9

# ఆరు గంటలు, 1

## మత్తయి 27:33-44; మార్కు 15:22-32; లూకా 23:33-43; యోహాను 19:17-27

*“వారు కపాలమనబడిన స్థలమునకు వచ్చినప్పుడు అక్కడ కుడివైపున ఒకనిని ఎడమవైపున ఒకనిని ఆ నేరస్థులను ఆయనతోకూడ సిలువవేసిరి” (లూకా 23:33).*

*ఆరుగంటలు!* రక్షణ ... జీవితం ... నిరీక్షణ ... పరలోకము! యేసు ఆరు గంటల పాటు సిలువపై ఉన్నాడు (మార్కు 15:25-37). మూడవ గంటనుండి తొమ్మిదవ గంటవరకు (యూదుల సమయం) సమయము మనకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉన్న సమయముతో సమానం. ఈ ఆరు గంటల సమయమును సమభాగాలుగా విభజించవచ్చు. దేవుడు వాటిని విభజించాడు. ఆరునుండి తొమ్మిది గంటలవరకు దేవుడు దట్టమైన చీకటిని పంపాడు (మత్తయి 27:45; మార్కు 15:33; లూకా 23:44). యేసు తొమ్మిదవ గంటలో చనిపోయాడు.

యేసు యొక్క మరణము చరిత్రలో చాలా ముఖ్యమైనది. క్రైస్తవ్యానికి ఉన్నదంతా, కోరునదంతా లేక అవసరమైనదంతా అదే! పౌలు ఇలా వ్రాసాడు, “నేను, యేసు క్రీస్తును అనగా సిలువ వేయబడిన యేసు క్రీస్తును తప్ప మరిదేనిని, మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని” (1 కొరింథీయులకు 2:2). పౌలు తెలుసుకొన్నవి మరియు ప్రకటించిన విషయములన్నిటిలో ఇదే కేంద్రమైయుంది (1 కొరింథీయులకు 1:17-25).

### వివరములు చెప్పబడలేదు

మనకు కొన్ని మాత్రమే తెలుసు! వివరములు కొన్నే. అపొస్తలులలో యోహాను ఒక్కడే సిలువకు సాక్ష్యం. లూకా (చరిత్రకారుదు), సిలువను తగ్గించి ఒక్క వాక్యంలో కుదించి: “వారు ఆయనను అక్కడ సిలువవేశారు” (లూకా 23:33బి) అని చెప్పాడు. ఆయన సిలువ వేయబడుటను గూర్చిన దానికంటే సమాధిని గూర్చి మనకు ఎక్కువ తెలుసు. జవాబులకంటే ప్రశ్నలే ఎక్కువగా ఉన్నాయి.

సిలువ యొక్క ఆకారము మనకు తెలియదు. “X” - ఆకారము సిలువ అనేది కానేకాదు. అంగ్లంలోని అక్షరములలో పెద్ద “T” ని పోలిన టౌ అను సిలువ కూడా ఉన్నది. యేసు తలకు పైన, పిలాతు గుర్తు ఉంచినప్పటికి, ఇది కూడ, తీసివేయబడినది.

(+) ప్లస్ గుర్తు ఆకారంలో ఉన్న లాటిన్ సిలువనే, బహుశా అక్కడ ఉపయోగించినారు. విశ్వవ్యాప్తంగా మరియు ఆభరణాల తయారీలోను, వాస్తు నిర్మాణంలోను, కళాత్మకంగానూ ప్రాధాన్యత పొందింది. కాల క్రమేణ, ప్లస్ (+) గుర్తునే “సిలువ యొక్క చిహ్నముగా” పేరుపొందింది.

పిలాతు ఒక చిహ్నమును వ్రాసి మరియు సిలువ మీద ఉన్న యేసుకు పైన ఉంచాడు (మత్తయి 27:37; మార్కు 15:26; లూకా 23:38; యోహాను 19:19). దానియొక్క ప్రతి ఒక లెక్క ప్రత్యేకమైనవి, కాని అవన్నీ ఏదో ఒక విషయాన్ని చెప్పుతున్నాయి. రచయితలు ఖచ్చితమైన పదాలయందు ఆసక్తిగాలేరు, కాని వాటి ద్వారా యివ్వబడిన సందేశమందు ఆసక్తిగలవారుగా ఉన్నారు.

సిలువమీద యేసు చీలతో ఎలా కొట్టబడ్డాడు? మనకు తెలియదు. యేసు పునరుత్థానుడైన దినము మనకు తెలుసు: అదే మొదటి రోజు, ఆదివారము (మత్తయి 28:1–7; మార్కు 16:2–9; లూకా 24:1–7; యోహాను 20:1–10). ఇక్కడ ఎలాంటి వాదనలు లేవు. వారములోని మొదటి దినముననే ఆది సంఘము సమాజముగా కూడుకొన్నది (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:2).

*ఏదియేమైనా, సిలువ వేసిన రోజు ప్రత్యేకముగా పేర్కొనబడలేదు.* ఆ దినమును కనుగొనుటకు, మనము వెనుకకు లెక్కవేసుకోవాలి. “మూడవ రోజు,”[1] యేసు లేచాడని సువార్తలు[2] పదిసార్లు సూచిస్తున్నాయి. సమయమును గూర్చి వాదనలున్నప్పటికి, సబ్బాతు దినమునకు ముందున్న సిద్ధపాటు దినముననే యేసు సిలువ వేయబడ్డాడని బైబిలు స్పష్టముగా తెలుపుతుంది (మార్కు 15:42; లూకా 23:50–56; యోహాను 19:31).

సిలువపై యేసు ఎన్ని గంటలుండినాడో మనకు తెలుసు: అది ఆరు గంటలు. ఈ ఆరు గంటలు, ఒక కాలమునకు చివరిగాను, మరొక కాలమునకు ప్రారంభమునకు మధ్యలోనివి.

## మొదటి మూడు గంటలు

వెంటనే, చేదుకలిపిన ద్రాక్షారసమును ఆయనకు త్రాగనిచ్చిరి (మత్తయి 27:34; KJV). ఆశ్చర్యము! ఆయన దానిని తిరస్కరించాడు. నొప్పులకు విరుగుడు మందును ఆయన పుచ్చుకొనలేదు. ఆయనకు మత్తు మందు, అవసరము లేకుండినది. సిలువ మీదనే ఆయన మొత్తం మనస్సు ఉంచియున్నాడు. ఆయన యొక్క సహజ సమర్థతను నొప్పి బాధించడం వలన ఆయన కోల్పోలేదు. బాధ మరియు వేదనలు అనేవి సిలువ యొక్క ప్రత్యేక అంశములు కావు. సిలువ మీద ఉన్న యేసు ఒక్కనికి మాత్రమే అక్కడ ఏమి జరిగినదీ తెలుసు.

ఆయన సిలువ మీద చేర్చబడినవెంటనే ప్రజలు ఆయనను క్రిందకు దిగిరమ్మని పలుమార్లు బిగ్గరగా అరిచారు (మత్తయి 27:39–43; మార్కు 15:29–32; లూకా 23:35–37). దొంగలు కూడా వారితో జత కలిసినారు (మత్తయి 27:44; మార్కు 15:32; లూకా 23:39). అవిశ్వాసుల యొక్క, అపనమ్మకము యొక్క చెడు నీతిని

మొత్తముగా ఈ దృశ్యంలో ప్రదర్శించబడింది. తాను నమ్మే విషయాలతో దేవునికే నిబంధనలు చెప్పడంలో మానవునికి ఎంత ధైర్యము! ఒకవేళ యేసు సిలువను దిగియున్నట్లయితే, పాపులు ఖండించబడియుండెడివారు. మరియు నిరీక్షణలేకుండెడివారు. యేసు చనిపోవుటకే జన్మించాడు. మనము జన్మించి జీవించుటకు ఆయన చనిపోయాడు (రోమీయులకు 5:10). దేవుడు, తనకు తానే నీతిమంతుడు మరియు పరిశుద్ధుడు, పాపములను శిక్షించకుండా ఎవరినీ క్షమించలేడు. కల్వరియొద్ద, మన పాపములకు శిక్షను యేసు భరించాడు.

క్షమింపబడ్డ పాపాలకు కూడ పర్యవసానం ఉంటుంది. సిలువ పైన ఆయన మొదటి మాటలో, తనను శ్రమపెట్టే వీరి పాపము లెక్కించవద్దని దేవునిని అడిగాడు; అయిన గాని పాపముల యొక్క పాపము వారిదే! దేవుడు యెరూషలేమును నాశనము చేసాడు. బైబిలు యొక్క చరిత్రలో, యూదా మతం ఒక విషయం కొరకు చాలా ఆసక్తి కలిగియుంది – అదే మెస్సీయ రాకడను గూర్చి. యేసు వచ్చాడు, మెస్సీయను గూర్చిన అన్ని ప్రవచనములను నెరవేర్చాడు. యూదులు ఆయనను సిలువ వేశారు! అనుకున్నదానికి వేరుగా, ఇది వారిని "మెస్సీయ విషయము" నుండి బయట ఉంచింది. వారు కైసరును అంగీకరించారు కాని దేవున్ని వారికి రాజుగా తిరస్కరించారు (యోహాను 19:14, 15). యేసు యొక్క రక్తము వారిమీద మరియు, వారి పాపము కలిపి వారి పిల్లలమీద పడునట్లు చేసుకొన్నారు (మత్తయి 27:25).

యేసు మరలా మాటలాడినప్పుడు, తన ప్రక్కనున్న దొంగను ఉద్దేశించి మాట్లాడినాడు. మానవులందరికొరకు యేసు చనిపోవుతుండగా ఒకే ఒక్క పాపిని మాత్రమే క్షమించుటకు అప్పుడు ఆయనకు కుదిరింది. మార్పిడి గురించి లూకా 23:39–43లో చదువుము. ఒక దొంగ తాను మరణించునప్పుడు నిజమైన మతమును కనుగొన్నాడు. ఆశ్చర్యముగా ఉంది! సిలువ యొద్దకు వచ్చి మరియు సిలువ దగ్గర నిలువుము. సిలువ దొంగను రక్షించినది; ఆ సిలువ మనలను కూడా రక్షించగలదు! మన ఆలోచనలు, భావములు, తత్వములు, లేదా అవివేకములోనో రక్షింపబడలేము – యేసు మాత్రమే మనలను రక్షించగలడు.

విపరీతమైన బాధతో చనిపోవుచున్నప్పటికి, తన తల్లి, మరియను గూర్చి జాగ్రత్త తీసుకొన్నాడు. తన తల్లిని అతని తల్లిగా చూచుకొనుమని యోహానుకు ఆయన సూచించాడు (యోహాను 19:26, 27). యోహాను ఆమెను తనయింటికి తీసుకొనిపోగా ఆమె అక్కడే తన మిగతా జీవితం గడిపినదని చాలా మంది అనుకొంటారు. ఆగి మరియు ఆలోచించు. తర్వాత క్రొత్త నిబంధనలోని పుస్తకములను ఆమె యిద్దరు కుమారులు (యాకోబు మరియు యూదా) వ్రాసారు. యేసు పునరుత్థానుడైన తర్వాత యెరూషలేములోని మేడగదిలో ప్రార్థన కొరకు కూడుకొన్న వారిలో మరియ మరియు ఆమె కుమారులు కొందరున్నారు (అపొస్తులుల కార్యములు 1:13, 14). వారు తమ తల్లికి భవిష్యత్తులో కావలసిన అవసరములను తప్పక తీరుస్తారు. సిలువ యొద్ద మరియకు *సహాయము అవసరమైనది* – సిలువ వేయునప్పుడు, సిలువ పాదముల దగ్గర? ఇది ఆమెకు చాలా కష్టమైన రోజు, చాలా పెద్ద రాత్రి. "నా తల్లితో కూడా

ఉండుము!" అని యేసు చెప్పుచున్నాడు.

గొల్గొతా భయంకరమైనది. సినిమా చిత్రించిన దానికంటె సిలువ వేయబడడం ఎంతో భయంకరమైనది. పరిపూర్ణ ప్రేమ గలిగిన తండ్రి చేయగలిగింది మాత్రమే దేవుడు చేసాడు. పాపమును గూర్చిన దైవికమైన తీర్పును పొందుటకు తన కుమారుని అనుమతించాడు; తన కుమారునినుండి తన ముఖమును దాచుకొన్నాడు.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచనలు

[1]మత్తయి 16:21; 17:23; 20:19; 27:63; మార్కు 9:31; 10:34; లూకా 9:22; 13:32; 18:33; 24:7.

[2]మత్తయి, మార్కు, లూకా, మరియు యోహాను సువార్తలు క్రొత్త నిబంధనలోని తొలి నాల్గు పుస్తకాలు. ఈ పుస్తకాలు యేసు జీవితం, పరిచర్య, మరణం, మరియు పునరుత్థానములను గురించి చెప్పుతున్నాయి.